# మైనార్టీలకు అండగా బీఆర్ఎస్

- పేదల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- లబ్ధిదారులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కారెక్కిన ధరూర్, కేటీదొడ్డి, గట్టు మండలాల కాంగ్రెస్, బీజేపీ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, అక్టోబర్ 24 : మైనార్టీలకు ప్రభుత్వం అండగా ఉంటూ వారి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ధరూర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ మైనార్టీ నాయకులతోపాటు 50మంది, రేవులపల్లి డ్యాంకు చెందిన ఉమ్మడి ధరూర్ మండల మహిళా అధ్యక్షురాలు నర్సమ్మ కుమారుడు శ్రీరామ్‌రెడ్డి, గద్వాల మండలం బీరోలు, ముల్కలపల్లి గ్రామాలకు చెందిన 30మంది, గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డికి చెందిన 60 మంది, కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నె, సోంపురం గ్రామాలకు చెందిన 70 మంది, మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. వారి పిల్లలు ఉన్నత చదువుల కోసం సర్కారు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. పేద మైనార్టీ ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడానికి షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి వారికి చేయూతనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి లబ్ధిదారులంతా అండగా నిలవాలని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వారి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రమేశ్‌నాయుడు, నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, మధుసూదన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సింహులు, వెంకటన్న, రామకృష్ణ, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.



పూడూరులో దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

### అందరికీ శుభాలు కలగాలి

గద్వాల, అక్టోబర్ 24 : దసరా పండుగతో అందరి ఇండ్లల్లో శుభాలు కలగాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గుంటి చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారికి, శమీవృక్షానికి ఎమ్మెల్యే పూజలు చేసి మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా ఈ పండుగను జరుపుకొంటారని తెలిపారు. అనంతరం మహిళలు, చిన్నారులకు శమీ ఆకు ఇచ్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ నాగిరెడ్డి, నాయకులు అభిలాష్, గోవిందు, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మానాయుడు తదితరులు ఉన్నారు.

### దుర్గామాత ఊరేగింపులో ఎమ్మెల్యే

గద్వాల రూరల్, అక్టోబర్ 24 : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పూడూరులో సోమవారం నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శశికళ, ఎంపీటీసీ శంకర్‌గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్యామ్, కేశవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మానాయుడు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉండవెల్లిలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

# బీఆర్ఎస్‌ను వీడను..

- బీఫారం నాకే వస్తుంది.. మరోసారి గెలుపు ఖాయం
- ఇతర పార్టీల ప్రలోభాలకు గురికావొద్దు
- పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే అబ్రహం
- ఉండవెల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం

ఉండవెల్లి, అక్టోబర్ 24 : ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై తనకు పూర్తి నమ్మకం ఉందని.. బీఫారం తనకే వస్తుందని.. ఇతర పార్టీల ప్రలోభాలకు గురికావొద్దని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే అబ్రహం దిశానిర్దేశం చేశారు. మండలంలోని ఐటీఐ కాలేజీలో మండలస్థాయి ముఖ్యకార్యకర్తలతో ఎమ్మెల్యే ఆదివారం సమావేశమై మాట్లాడారు. కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తాను బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారని.. అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. తనకు బీఫారం రావడం లేదని, వివిధ గ్రామాల నాయకులను ఇతర పార్టీల వారు ప్రలోభాలకు గురి చేసినట్లు సమాచారం వస్తున్నదన్నారు. అలాంటి వాటికి లొంగి తల్లిలాంటి పార్టీకి అన్యాయం చేయొద్దని.. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం తుమ్మిల లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు మల్లమ్మకుంట, జులకల్, వల్లూరు రిజర్వాయర్లుకు ముఖ్యమంత్రి రూ.783కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఎన్నికలు కోడ్ ముగిసిన తర్వాత పనులు పూర్తి చేయించి చివరి ఆయకట్టుకు నీటిని అందిస్తామన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెలంగాణ సాధన కోసం తాను మూడు సార్లు రాజీనామా చేసిన స్పీకర్ ఆమోదించలేదని గుర్తుచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కోసం నిత్యం పని చేస్తామని కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇరిగేషన్ ఈఎన్‌సీ మురళీధర్‌రావు, ఎస్ఈ శ్రీనివాస్‌రావుకు ఫోన్ చేసి ఆర్డీఎస్‌కు సాగునీరు త్వరగా విడుదల చేయలని కోరారు. స్పందించిన అధికారులు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, వైస్ ఎంపీపీ దేవన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు లోకేశ్వరరెడ్డి, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కర్నూల్ కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న అయిజ మాజీ ఎంపీపీ ప్రకాశ్‌గౌడ్ కుమారుడిని ఎమ్మెల్యే పరామర్శించారు.

### సాగునీరు అందించండి

మానవపాడు, అక్టోబర్ 24 : ఆర్డీఎస్, తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా పంటలకు సాగునీరు అందించాలని చీఫ్ ఇంజినీర్‌ను ఎమ్మెల్యే అబ్రహం కోరారు. సోమవారం సర్పంచ్ హైమావతి ఇంటికొచ్చిన ఎమ్మెల్యేను రైతులు కలిసి సాగునీరు కావాలని కోరారు. దీంతో ఆయన వెంటనే ఈఈ విజయకుమార్, చీఫ్ ఇంజినీర్ రఘునాథ్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అనంతరం కర్నూలు ఎస్ఈ శేఖర్‌రెడ్డి, ఈఈతో మాట్లాడారు.



నదికి హారతి ఇస్తున్న అర్చకులు



జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

# నేత్రపర్వం తెప్పోత్సవం

- జలవిహారం చేసిన ఆది దంపతులు
- ముగిసిన నవరాత్రి ఉత్సవాలు
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్, అక్టోబర్ 24 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా త్రినేత్రికి తుంగభద్రానదిలో అంగరంగ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ సమీపంలోని నదిలో ఆదిదంపతులు హంస వాహనంపై జల విహారం (తెప్పోత్సవం) చేయగా నదీమతల్లి పులకించింది. దసరా పండుగను పురస్కరించుకొని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం శమీపూజ, మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం తుంగభద్రానదిలో ఆది దంపతులైన జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై (హంస వాహనం)నదిలో జల విహారం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి అలంపూర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత, భక్తులు అశేషంగా తరలొచ్చారు. ఉత్సవాల ముగింపు రోజున జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వాముల ఉత్సవమూర్తులకు ఆలయ సమీపంలో నాగకన్యల బావిలో చక్రస్నానం చేయించారు. తెప్పోత్సవం ముగిసిన వెంటనే నదీ తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో అర్చకులు నదీ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంభహారతి, రథహారతి, నక్షత్ర హారతి, దశవిధ హారతులను నదీమ తల్లికి సమర్పించారు. నదికి హారతి ఇవ్వడం అంటే సకల దేవతలను ఏక కాలంలో స్మరించిట్లేనని పండితులు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్య కార్యక్రమాలు అలరించాయి. ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన ఆయా శాఖల అధికారులు, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్‌కు దేవస్థానం తరపున ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



జోగుళాంబ సన్నిధిలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

### జోగుళాంబ సన్నిధిలో ఎమ్మెల్సీ చల్లా

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మంగళవారం ఉదయం అలంపూర్ ఆలయాలను దర్శించుకున్నారు. వారికి ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి స్వాగతం పలికారు. వారి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు విజయుడు, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిఘా
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్

గద్వాల అర్బన్, అక్టోబర్ 24 : ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన నేర విచారణ సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిగేందుకు అధికారులంతా కృషి చేయాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ సందర్భంగా జోన్ పరిధిలో జరుగనున్న ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిపేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఎన్నికల కోడ్‌లో నమోదయ్యే కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి మంగళవారం గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీస్ అధికారులతో డీఐజీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈక్రమంలో లీగల్ అడ్వైజర్ రాములు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన నేరం జరిగినప్పుడు నేర విచారణాధికారి మొదట అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు వస్తుందా? లేదా? చూడాలన్నారు. కేసుకు సంబంధించి సందేహాలు లేకుండా సాక్ష్యాలను సేకరించాలన్నారు. సాక్ష్యాలను సేకరించడంలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ రితిరాజ్, ఎస్పీలు తదితరులున్నారు.




వీసీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ, అధికారులు